# 'శాస్త్రీ'య బూతు

''హలో....''

''ఎస్....''

''శాస్త్రి కావాలండి?''

''వన్ సెకండ్''

........

''శాస్త్రి స్పీకింగ్''

''నీయవ్వ, ఎక్కడ చచ్చావురా, దర్శనాలే లేవు!''

''మీరు....''

''మీరు, గారు ఏంటిరా....నేనేరా లం....''

''క్షమించాలి ...''

''హహ్హహ్హ.... ఏరా నా కొడకా.... ఏద్జైనా నాటకం రిహార్సల్స్ వేస్తున్నావా? బూతుమాటలేకుండా ఒక్క వాక్యం కూడా మాట్లాడడం చాతగాని నువ్వు ఎంత శుభ్రంగా మాట్లాడుతున్నావ్‌రా!''

''అయ్యా.... మీకు కావలసింది రామశాస్త్రి అనే నేను కాదు. మా ఆఫీసులోనే పనిచేసే బూతులశాస్త్రి అని పిలువబడే మరో శాస్త్రి. అతన్ని పిలుస్తాను, ఇద్దరూ కలసి మనసారా తిట్టుకోండి.

ఈసారి ఫోన్ చేస్తే 'శాస్త్రి' అని అడక్క 'బూతులశాస్త్రి' అని అడగండి....''

*　　*　　*

"హలో...."

"ఎస్...."

"శాస్త్రి కావాలండి"

"వన్ సెకండ్."

........

"శాస్త్రి స్పీకింగ్."

"మీ పద్ధతి మాకేం నచ్చలేదండి. ఇన్‌స్టాల్మెంట్‌లో గుడ్డలు పట్టుకెళ్ళి నాల్గు నెలలైంది. ఇంతవరకూ ఒక్క పైసా కూడా చెల్లించ లేదు....."

"నీ యవ్వ, నీ దగ్గర ఏ లం....కొడుకు గుడ్డలు తెచ్చాడయ్యా?"

"బాగుందండి మీ వరస. అసలుకే ఎసరు పెట్టాలని చూస్తున్నారా? మీ దగ్గర నుంచీ పైసలు ఎలా రాబట్టాలో నాకు బాగా తెలుసు...."

"తెలిస్తే ఏం చేసుకుంటావో చేసుకోరా దొం...నా...."

"పైసలు ఎగ్గొట్టాలని చూడడమేగాక బూతులు తిడతావా?"

"తిట్టక ముద్దెట్టుకోమంటావా? ఫోన్ చెయ్యగానే సరిపోతుందా? నీకు కావలసింది ఏ శాస్త్రి అడిగి మాట్లాడవచ్చుగా? మా ఆఫీసులో ముగ్గురం శాస్త్రిలం వున్నాం."

"అయితే మీరు సుబ్బరాయశాస్త్రి కారా?"

"కాదు వెంకట్రాయశాస్త్రిని. ఈ ప్రశ్న మొదటే అడిగివుంటే ఈ వెధవ....గోల వుండేది కాదుగా....! ఆయన్ని పిలుస్తాను, తీరిగ్గా బెదిరించు."

* * *

''హలో....''

''ఎస్....''

''శాస్త్రిగారున్నారా?''

''వన్ సెకండ్....''

''మీరు మాట్లాడకండి. నేను చెప్పేది వినండి. నేను సూపరింటెం డెంట్ రామశాస్త్రిని. కాబట్టి మీకు కావలసింది నేనో కాదో ముందు తేల్చుకోండి.''

''నాకు శాస్త్రంటే పూర్తి పేరు తెలీదండి.''

''అయితే కష్టం. ఈసారి ఆయన్ని కలుసుకున్నప్పుడు సూపరిం టెండెంట్ శాస్త్రి? బూతుల శాస్త్రి? అప్పుల శాస్త్రి? ఎవరు మీరు అని అడగండి. అలా అడిగితే తప్ప శాస్త్రి అని పిలుస్తే ఈసారి ఎవ్వరూ పలకరు. వుంటా."

(ఉదయం వారపత్రిక)